


## నెలనెలా నవ్వుల పండగ

## మల్లాది వెంకటకృష్ణమూర్తి స్పెషల్

### *తెలివిగల వాళ్ళు*

"**తెలివయిన వాళ్ళని** క్లాసులో ముందు బెంచీలో, తెలివి తక్కువ వాళ్ళని వెనక బెంచీలో కూర్చోబెడతారట కదా?"

ఏడో తరగతి టీచర్‌ని ప్రశ్నించాడు ఇన్స్‌పెక్షన్‌కి వచ్చిన డి.ఇ.ఒ.

"అవును సార్.. "జవాబిచ్చాడు టీచర్.

"ఎవరు తెలివి గలవాళ్ళో, ఎవరు తెలివి తక్కువవాళ్ళో ఎలా నిర్ణయిస్తారు?" అడిగాడు డి.ఇ.ఒ

"విద్యార్థుల తలిదండ్రులని ఓ ప్రశ్న అడుగుతాను. సరయిన సమాధానం ఇచ్చిన వాళ్ళ పిల్లలని ముందు వరుసలో కూర్చోమంటాను.."

"ఎలాంటి ప్రశ్నలు వేస్తారు?"

"ఉదాహరణకి కెప్టెన్ గాడ్ ఓడలో మూడుసార్లు ప్రపంచం చుట్టూ ప్రయాణం చేసి ఒక ట్రిప్ లో మరణించాడు. అది ఎన్నో ట్రిప్‌లో జరిగింది? తేలిక కాబట్టి మీరూ కూడా జవాబు చెప్పగలిగే ప్రశ్న ఇది.." అన్నాడు టీచర్.

"నాకీ హిస్టరీ గురించి పెద్దగా తెలీదు. ఇంకో ప్రశ్నేదైనా అడుగు.." .

***

## చౌచౌ... పెరుకొచ్చిన నవ్వులు

"డాక్టరుగారూ ఈ మందువల్ల నా జబ్బు నయమౌతుందంటారా?"

"తప్పకుండా. ఇంతకుముందు నా దగ్గర ఈ మందు తీసుకుని వెళ్ళినవాళ్ళెవరూ మళ్ళీ రాలేదు."

విదేశ పర్యటన చేసివచ్చిన ఒకాయన తన మిత్రుడితో ఇలా వర్ణించాడు.

"అరేబియా ఎడారుల్లో నా భార్యతో కలిసి ఉత్సాహంగా విహరించాను. ఆఫ్రికాలోని భయంకర అరణ్యాల్లో సంచరించాను. ఐస్‌లాండ్ హిమ భూముల్లో జంటగా తిరిగాను"

"ఇంతకీ ఇదంతా ఎందుకు తిరిగినట్లు?"

"ఎక్కడో ఒక చోటన్నా నా భార్య తప్పిపోక పోతుందాని. కాని నాకు నిరాశే ఎదురయింది"

"ఏమండీ నేను మీ పెద్దమ్మాయి సరళను ప్రేమించాను. ఆమె నన్ను పెళ్ళి చేసుకోవటానికి ఒప్పుకుంది. మరి మీరేమంటారండీ.."

"నన్నేం చెయ్యమంటావయ్యా అది నీ ఖర్మ. ఆమెతో కలిసి సినిమాలు చూడమనీ, పార్కుల వెంట తిరగమనీ నేనేమన్నా నీకు సలహా చెప్పానా? తప్పంతా నీది. నువ్వే అనుభవించు"

ప్రేయసీ ప్రియులు పార్కులో కూర్చుని మాట్లాడుకుంటూ ఉండగానే చీకటి పడింది."ఇక వెళ్దాం. చీకటి పడితే నాకు భయం" అంది ప్రేయసి.

"నేను నీ పక్కనే ఉన్నాను కదా" అన్నాడు ప్రియుడు ధరిర్యం చెబుతూ.

"అందుకే భయం" అంది ఆ ముగ్ధ.

"సార్ ఊరినుండి మా మామగారు వచ్చారు. ఆయనకు సిటీ అంతా తిప్పి చూపించాలి. రేపు ఒక్కరోజు సెలవివ్వండి సార్"

"ఇంత చిన్న చిన్న పనులకు శెలవు ఇవ్వబడదని తెలీదా?"

"థాంక్స్ సార్. పెద్ద అపాయం నుండి తప్పించారు. మీరెక్కడ శలవిస్తారోనని భయపడ్డాను."

"ఏమయ్యా ఎలాగున్నారు మీ అయ్యగారు? జ్వరం తగ్గిందా?

"అంతా బాగానే ఉంది డాక్టరు గారూ. కానీ చెమట పట్టం లేదట ఏమైనా టాబ్లెట్లు పట్టుకురమ్మన్నారు సార్"

"ఓస్ అంతేగదా. అందుకు మందు టాబ్లెట్లు కాదు. ఇదిగో ఈ బిల్లు తీసుకెళ్ళి ఇవ్వు. పని జరుగుతుంది"

రష్యా గురించి అమెరికాలో చెప్పుకునే ఒక జోక్

ఒక కార్ఖానాలో పనిచేసే కార్మికుడు తన స్నేహితుడితో ఇలా చెప్పుకుని వాపోతున్నాడు.

"నేనిక్కడ పనెట్లా చేయాలో అర్థం కావటంలేదు. ఐదు నిమిషాలు ముందుగా ఫాక్టరీకి వెళ్తే ఏదో విధ్వంసక చర్య చేయటం కోసమే ఇలా ముందుగా వచ్చావని పై అధికారులు అంటారు. అలాగని ఐదు నిముషాలు ఆలస్యంగా వెళ్తే ఉత్పత్తిని కుంటుపరచి కమ్యూనిస్ట్ ఆర్థిక వ్యవస్తను అస్తవ్యస్తం చేయటానికే లేటుగా వచ్చావు, నీవు దేశద్రోహివి అంటారు."

"అలాగైతే కరెక్ట్ టైముకే ఫాక్టరీకి వెళ్ళు"

"అలాచేస్తే కొంప మునుగుతుంది. అంత కరెక్ట్ టైం చూపే గడియారాన్ని ఏ దేశం నుండి స్మగుల్ చేశావు అని జైల్లో పెట్టగలరు"

"డాక్టర్‌గారూ ఈ గుఱ్ఱం నాలుగురోజులు బాగా నడిస్తే మరోవారం కుంటుతూ నడుస్తుంది. మళ్ళీ కొద్దిరోజుల తర్వాత బాగా నడిస్తే మరోవారం కుంటుతూ నడుస్తుంది. మళ్ళీ కొద్దిరోజుల తర్వాత బాగా నడుస్తుంది. ఏం చెయ్యమంటారు?"
"ఈసారి బాగా నడుస్తూ ఉన్నప్పుడు వెంటనే అమ్మేయండి."

కోటీశ్వరుడు పున్నయ్య శ్రేష్ఠి పరమలోభి. చందాలకోసం వచ్చేవారిని చూస్తే కడుపుమంట. ఒకరోజు దేవాలయ పునురుద్దరణ చందాల కోసం వచ్చారు కొందరు. విషయం సేఠ్ గారికి వివరించగానే
"మీరేం చెపుతున్నారో నాకు తెలియడమే లేదు. ఈ మధ్య నాక్కొంచెం చెవుడు వచ్చింది" అన్నారాయన.ఒకరు కుడిచెవి దగ్గరగా నోరుపెట్టి "దేవాలయం బాగుచేయిస్తున్నాం. ఐదువందలన్నా చందా ఇవ్వండి" అని పెద్దగా అరిచారు.
"మీరేం చెప్తున్నారో నాకు వినపడటంలేదు" అన్నారాయన.
మరొకరు ఎడం చెవి దగ్గరకు పోయి "దేవాలయం బాగుచేయిస్తున్నాం పది, పది వందలు చందాయివ్వండి" అని పెద్దగా అరిచాడు.
"కుడిచెవే కొంచెం నయం. ఎడం చెవి బొత్తిగా వినపడటం లేదు" అన్నారు శ్రేష్ఠిగారు చెవులు మూసుకుంటూ.

"మా తాతయ్య తన చెవులతో వీణ వాయించేవాడట, తెలుసా" అన్నాడు సురేష్ గొప్పగా.
"సరేలే మా తాతయ్యయితే తన మీసాలతో మృదంగం వాయించేవాడట"

COMMENTS